



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక · PEN POWER TELUGU DAILY · ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 211 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 7 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 211 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 7 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur



# కమనీయం...రమణీయం



భద్రాచలంలో కమనీయంగా సీతారాముల కల్యాణం...
పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

- రామ నామస్మరణతో మార్మోగిన భద్రాచలం
- వైభవంగా సీతారాముల కల్యాణం





- సతీసమేతంగా భద్రాద్రికి తరలివచ్చిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు
- భక్తులతో కిక్కిరిసిన మిథిలా స్టేడియం వేడుకకు హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు కొండా సురేఖ, తుమ్మల, పొంగులేటి
- నేడు పట్టాభిషేక మహోత్సవం
- చీఫ్ గెస్టుగా విచ్చేయనున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

## ఆంధ్రప్రదేశ్ దూసుకుపోతోంది

- GoIStats తాజా గణాంకాలను ప్రస్తావించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- మన రాష్ట్రం 8.21% వృద్ధిని సాధించిందని వెల్లడి
- కలసికట్టుగా కృషి చేసి మరింత ఉజ్వలమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపు



పెన్ పవర్ డెస్క్:రఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.. 2024-25 సంవత్సరానికి గాను మన రాష్ట్రం దేశంలోనే రెండవ అత్యధిక వృద్ధి రేటును నమోదు చేసినట్లు GoIStats తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయని తెలిపారు.

"మన రాష్ట్రం 8.21% వృద్ధిని సాధించింది. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే మన విధానాలు ఆంధ్రప్రదేశ్‌ను సంక్షోభం నుంచి వృద్ధి పథంలోకి తీసుకెళ్లాయి. రాష్ట్రాన్ని నూతన విశ్వాసంతో ముందుకు నడిపించాయి. వ్యవసాయం, తయారీ, సేవల రంగాల్లో విస్తృత పునరుజ్జీవనం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో భారీ పెట్టుబడులు ఈ ప్రగతికి చోదకాలుగా నిలిచాయి. ఈ సామూహిక విజయానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ నా అభినందనలు. మనం కలసికట్టుగా కృషి చేసి మరింత ఉజ్వలమైన భవిష్యత్తును నిర్మిద్దాం" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు జాతీయ మీడియాలో ఏపీ ఘనతపై వచ్చిన కథనం క్లిప్పింగ్ ను కూడా చంద్రబాబు తన ట్వీట్ లో పంచుకున్నారు.

## బీజేపీ నేతలకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్

- బీజేపీ 46వ వ్యవస్థాపక దినోత్సవం
- బీజేపీ ఘనతలను ప్రస్తావించిన పవన్ కల్యాణ్
- దేశవ్యాప్తంగా లక్షలాది మంది విశ్వాసాన్ని పొందిన పార్టీగా అభివృద్ధి చెందిందని కితాబు



పెన్ పవర్ డెస్క్:భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 46వ వ్యవ స్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భం గా జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. బీజేపీ నేతలకు, కార్యకర్తలకు హృదయపూర్వక

వివరాలు 2లో..

## కొందరు ఎప్పుడూ ఏడుస్తూనే ఉంటారు... సీఎం స్టాలిన్ పై మోదీ విమర్శలు

- తమిళనాడుకు నిధులపై స్టాలిన్‌కు మోదీ కౌంటర్
- నిధుల కేటాయింపుపై స్పష్టీకరణ
- గతంతో పోలిస్తే తమిళనాడుకు మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇస్తున్నామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:తమిళనాడులోని రామేశ్వరంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చేసిన ఆరోపణలను

వివరాలు 2లో..

## ట్రంప్ కు వ్యతిరేకంగా అమెరికన్ల నిరసన..


- వాషింగ్టన్ డీసీలో రోడ్లపైకి వేలాదిగా జనం
- మొత్తం 50 రాష్ట్రాల నుంచి తరలివచ్చిన అమెరికన్లు
- ట్రంప్ నిర్ణయాలతో దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరుగుతుందని ఆందోళన




పెన్ పవర్ డెస్క్:అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు వ్యతిరేకంగా వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. ట్రంప్, మస్క్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 50 రాష్ట్రాల నుంచి ప్రజలు ఈ ఆందోళనలలో పాల్గొన్నారు. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాక జరిగిన అతిపెద్ద నిరసన కార్యక్రమం

వివరాలు 2లో..

## అయోధ్యలో అద్భుతం.. బాల రాముడి నుదిటిని తాకిన సూర్యకిరణాలు



పెన్ పవర్ డెస్క్: శ్రీరామ నవమి శుభ సందర్భంగా అయోధ్య రామాలయంలో అద్భుతం చోటుచేసుకుంది. నవమి రోజున బాలరామయ్యకు మధ్యాహ్నం12 గంటలకు అభిషేకం నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం12 గంటలకు సూర్యకిరణాలు బాలరాముడి నుదిటిపై నాలుగు నిమిషాల పాటు ప్రసరించాయి. ఈ దివ్యఘట్టాన్ని 'సూర్య తిలకం' అని పిలుస్తారు. ఆలయంలో జరిగిన అద్భుతాన్ని యావత్ దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రామ భక్తులు తిలకించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది ఆలయ ట్రస్ట్. ఈ దివ్య సంఘటన రాముడి జననాన్ని ప్రతీకగా సూచిస్తుంది. సూర్యకిరణం దేవత నుదిటిపై ప్రకాశింపజేసి వేడుకలకు ఆధ్యాత్మిక ప్రకాశాన్ని జోడించింది.

## తిరుమల శ్రీవారి సేవలో ఏపీ హోంమంత్రి



- కుటుంబంతో కలిసి స్వామి వారి దర్శనం
- అభివృద్ధిలో రాష్ట్రం ముందుండాలని వేడుకున్నట్లు వెల్లడి
- రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన హోంమంత్రి అనిత

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ హోంమంత్రి వంగలపూడి అనిత శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ సందర్భంగా ఆమె కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు, అర్చకులు హోంమంత్రికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. వీఐపీ బ్రేక్ దర్శనంలో అనిత కుటుంబం స్వామివారి సేవలో పాల్గొంది. మొక్కులు చెల్లించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో ఆలయ పండితులు హోంమంత్రికి వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జగన్ కు వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే ఛాన్స్ ఉంటుందా? డౌటేనట

వైసీపీ అధినేత జగన్ కు పెద్ద సమస్య వచ్చిపడిందంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేసే అవకాశం ఉండకపోవచ్చని అంటున్నారు. ముఖ్యంగా న్యాయవాది, వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సన్నిహితుడిగా ముద్రపడిన ఉండవల్లి అరుణ్ కుమార్ ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎందుకంటే జగన్ పై ఉన్న కేసులు తుది దశకు చేరుకున్నాయి. వీటితో పాటు కొత్త కేసులు కూడా మెడకు చుట్టుకునే అవకాశముంది. 2014 కు ముందు నమోదయిన క్విడ్ ప్రోకో కేసుల్లో ఇంకా తీర్పు వెలువడలేదు. దీంతో పాటు తాజాగా మద్యం కేసు కూడా మెడకు చుట్టుకునే అవకాశముందన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయంగా ఉంది. క్విడ్ ప్రోకో కేసులో జగన్ కు శిక్షపడితే ఇక 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని ఆయన చెబుతున్నారు.

**కేసులతో ఉక్కిరిబిక్కిరి...**

ప్రస్తుతం బీజేపీతో సయోధ్యగా కొనసాగిస్తున్నప్పటికీ టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ లు కూడా మోదీ సర్కార్ పై వత్తిడి తెచ్చే అవకాశముంది. ఎందుకంటే గత ఎన్నికలలోనే జగన్ కు నలభై శాతం ఓట్లు వచ్చాయి. ఇప్పటి వరకూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు పర్చకపోవడంతో కూటమి ప్రభుత్వంపై కొంత ప్రజల్లో అసహనం, అసంతృప్తి ఉంది. రానున్న నాలుగేళ్లలో సూపర్ సిక్స్ హామీలు చేసినా సహజంగా అధికారంలో ఉండే ప్రభుత్వ వ్యతిరేకత కొంత మూడు పార్టీలకు ఇబ్బందికరంగా మారుతుంది. జగన్ మాత్రం వచ్చే ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేస్తారు. ఎవరితోనూ పొత్తుకు వెళ్లరు. ఈ విషయంలో మరో అనుమానానికి తావులేదు.

**ఏ మాత్రం తేడా కొడితే...?**

ప్రస్తుతం కూటమిలో ఉన్న మూడు పార్టీలు కలసి పోటీ చేసినా ఏమాత్రం తేడా కొట్టినా ఓట్ల శాతం మారితే సీట్లు కూడా గల్లంతవుతాయి. అందుకే జగన్ పోటీ చేసే అవకాశం కోల్పోతే వైసీపీ నేతలు మానసికంగా సగం అపజయం పాలయినట్లేనన్న లెక్కలో ఉన్నారు. అదే సమయంలో ప్రజలు కూడా జగన్ కాకుంటే మరొకరు ఎవరికైనా ఇంతటి హైప్ లభించే అవకాశం ఉండకపోవచ్చన్న అంచనాలున్నాయి. అందుకే వైఎస్ జగన్ పై గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న క్విడ్ ప్రోకో కేసులలో కనీసం రెండు మూడేళ్లు శిక్షను విధించినా పోటీ చేయడానికి అనర్హత వేటు పడే అవకాశముందని కూడా ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. ఇప్పటికే ఈ కేసుల విచారణ లో వేగం పుంజుకుంది.

**పోటీకి అనర్హత...?**

ఈ నేపథ్యంలోనే ఏ మాత్రం జైలుశిక్ష పడితే ఇక జగన్ కు 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశముండదన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ విశ్లేషణగా ఒక టీవీ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూను బట్టి తెలుస్తోంది. అప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో వైఎస్ భారతిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాల్సి ఉంటుంది. జగన్ ను కట్టడి చేయాలన్నా, వైసీపీ నుంచి ముప్పు తప్పించుకోవాలనుకున్నా జగన్ కు శిక్షపడటం ఒక్కటే మార్గం. శిక్షపడితే ఎవరూ ఏమీ చేయకుండానే జగన్ పార్టీ సులువుగా దెబ్బతినే అవకాశాలున్నాయి. అందుకే ఈ విషయం తెలిసిన కొందరు సీనియర్ నేతలు, జగన్ కు సన్నిహితంగా ఉన్న లీడర్లతో పాటు బంధువులు కూడా పార్టీని వీడి వెళ్లారంటున్నారు. అయితే అది న్యాయస్థానంలో ఉండటంతో మరి జగన్ విషయంలో జరుగుతున్న ఈ ప్రచారం ఎంత వరకూ నిజమవుతుందన్నది చూడాలి.

# కమనీయం.. రమణీయం





**పెన్ పవర్ డెస్క్:** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వేలాది భక్తుల సమక్షంలో సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరై సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి దంపతులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు. సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మారుమోగింది. కాగా, భద్రాచలంలోని మిథిలా మైదానంలో సీతారాముల కల్యాణ వేడుకకు వేదికగా నిలిచింది. అభిజిత్ లగ్నంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీరామచంద్రమూర్తి సీతమ్మ మెడలో మాంగల్యధారణ చేశారు. ఈ వేడుకకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు.ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదానం, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.ఉదయం 9 గంటలకు కల్యాణ క్రతువు ప్రారంభం కాగా, 10 గంటల సమయంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా మిథిలా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. కల్యాణానికి మూడు నెలల ముందే గోటితో ఒలిచిన తలంబ్రాలను దేవాలయ నిర్వాహకులు సిద్ధం చేశారు. సీతమ్మకు ధరింపజేసే మంగళసూత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మూడు పోగులు కలిగిన ఈ మంగళసూత్రంలో ఒకటి సీతమ్మ పుట్టింటి వారిది కాగా, మరొకటి అత్తగారింటి వారిది. మూడవ పోగును భక్త రామదాసు తయారు చేయించారు.కల్యాణ ముహూర్త సమయం 12.02 నిమిషాలకు వేద పండితులు వేద మంత్రాల నడుమ జీలకర్ర బెల్లంను అద్దారు. ఆ తరువాత మాంగల్యధారణ మహోత్సవం కన్నుల పండుగలా జరిగింది. భక్తుల రామ నామ స్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. సీతారాముల కల్యాణ ఘట్టం 12.40 నిమిషాలకు వైభవంగా ముగిసింది. ఈ వేడుకను చూసేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వేసవి వేడిని సైతం లెక్కచేయకుండా భక్తులు తరలిరావడం విశేషం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సీతారాముల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



అటు, ప్రతి సంవత్సరము టీటీడీ తరుపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయతీగా వస్తుంది. ఈ సందర్భంగా ముందుగా భద్రాచలం ఆలయం వద్దకు సతీసమేతంగా చేరుకున్న టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం టీటీడీ ఛైర్మన్ దంపతులు సీతారాముల కల్యాణంలో పాల్గొన్నారు.

## కొందరు ఎప్పుడూ ఏడుస్తూనే ఉంటారు...

# సీఎం స్టాలిన్ పై మోదీ విమర్శలు

- మొదటి పేజి తరువాయి

ఆయన ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు భారీగా నిధులు కేటాయిస్తోందని, గత ప్రభుత్వంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చామని మోదీ స్పష్టం చేశారు."కొందరు కారణం లేకుండానే ఎప్పుడూ ఏడుస్తూ ఉంటారు" అంటూ స్టాలిన్ సహా ఇతర పార్టీల నేతలపై మోదీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని, తమిళనాడును విస్మరిస్తోందని స్టాలిన్ చేసిన ఆరోపణలను ఆయన పరోక్షంగా తిప్పికొట్టారు.గత దశాబ్దంలో తమిళనాడు అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు కేటాయించిందని, రైల్వే ప్రాజెక్టులకు నిధులు గణనీయంగా పెంచామని మోదీ వివరించారు. తమిళనాడు అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. కేంద్రం తమకు నిధులు ఇవ్వడం లేదని స్టాలిన్ చేస్తున్న ఆరోపణలను మోదీ ఖండించారు.

అభివృద్ధి చెందిన భారతదేశంలో తమిళనాడు పాత్ర చాలా గొప్పదని అన్నారు. తమిళనాడు ఎంత బలంగా ఉంటే భారతదేశం అంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

తమిళనాడు అభివృద్ధికి నిధుల కేటాయింపుపై స్పష్టతనిచ్చారు. గత ప్రభుత్వంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు కేటాయించినట్లు తెలిపారు. దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వం తమిళనాడు అభివృద్ధికి గతంలో కంటే మూడు రెట్లు ఎక్కువ నిధులు కేటాయించిందని మోదీ పేర్కొన్నారు. 2014కు ముందు రైల్వే ప్రాజెక్టుకు ఏటా రూ.900 కోట్లు మాత్రమే వచ్చేవని, ఈ ఏడాది తమిళనాడు రైల్వే బడ్జెట్ రూ.6,000 కోట్లకు పైగా ఉందని అన్నారు. భారత ప్రభుత్వం ఇక్కడ 77 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తోందని, ఇందులో రామేశ్వరంలోని రైల్వే స్టేషన్ కూడా ఉందని ఆయన తెలిపారు.

## ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో వైసీపీ నేత అంజాద్ బాషా సోదరుడి అరెస్ట్



వైసీపీ నేత, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా సోదరుడు అహ్మద్ బాషాను ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో అరెస్ట్ చేశారు. ఆయన కువైట్ వెళ్ళడానికి ప్రయత్నిస్తుండగా ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కడపలో నమోదైన కేసులకు సంబంధించి లుక్ అవుట్ నోటీసులు జారీ కావడంతో ఆయనను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అనంతరం అహ్మద్ బాషాను కడప పోలీసులకు అప్పగించారు. కడపలోని వినాయకనగర్‌లో స్థలం విషయంలో దాడికి పాల్పడినట్లు అహ్మద్ బాషాపై కేసు నమోదైంది. అంతేకాకుండా కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి, శ్రీనివాస్ రెడ్డిని దూషించినందుకు కూడా అతడిపై కేసులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, దేశం విడిచి వెళుతుండగా ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో అదుపులోకి తీసుకున్నారు. అహ్మద్ బాషాను కడపకు తీసుకువచ్చి కోర్టులో హాజరుపరచనున్నారు.

# ట్రంప్ కు వ్యతిరేకంగా అమెరికన్ల నిరసన..

- మొదటి పేజి తరువాయి

ఇదేనని అక్కడి రాజకీయ వర్గాలు తెలిపాయి. ముందుచూపు లేకుండా ట్రంప్, మస్క్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల వాణిజ్య యుద్ధాలు జరుగుతాయని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగులను తొలగిస్తూ మస్క్ తీసుకున్న నిర్ణయంపైనా నిరసన వ్యక్తం చేశారు. 'హ్యాండ్స్ ఆఫ్!' పేరుతో దేశవ్యాప్తంగా 1,200 పైగా ప్రదేశాలలో నిరసన ర్యాలీలు నిర్వహిస్తున్నారు. 'ట్రంప్ గో బ్యాక్', 'హాండ్స్ ఆఫ్ డెమోక్రసీ', 'మస్క్ వాస్ నాట్ ఎలెక్టెడ్' వంటి నినాదాలతో వాషింగ్టన్ డీసీ, న్యూయార్క్, చికాగో, మయామీ వంటి నగరాల్లోని స్టేట్ క్యాపిటల్ భవనాలు, ఫెడరల్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేస్తున్నారు. అధ్యక్షుడు ట్రంప్ అమలు చేస్తున్న వలస వ్యతిరేక విధానాలు, టారిఫ్ ల విధింపు, మస్క్ చేతిలో ప్రభుత్వ డేటా గోప్యతపై ప్రజలు తమ ఆందోళనలను కేంద్రీకరించారు.

# ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్... ఆ ముగ్గురికి దిమ్మదిరిగింది!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త పన్నుల విధానాన్ని ప్రకటించడంతో ప్రపంచ మార్కెట్లు కుప్పకూలాయి. అపర కుబేరులు మార్క్ జుకర్‌బర్గ్, జెఫ్ బెజోస్, ఎలాన్ మస్క్ ఒక్కరోజులోనే భారీగా నష్టపోయారు. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం, మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ సంపద ఒక్కరోజులో 17.9 బిలియన్ డాలర్లు (రూ.1.5 లక్షల కోట్లు) తగ్గింది. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 16 బిలియన్ డాలర్లు (రూ.1.3 లక్షల కోట్లు), టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ 8.7 బిలియన్ డాలర్ల (రూ.74 వేల కోట్లు) నష్టాన్ని చవిచూశారు.ట్రంప్ ప్రభుత్వం వివిధ దేశాలపై ప్రతీకార సుంకాలు విధించడంతో స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు గురయ్యాయి. దీంతో ఇన్వెస్టర్లు ఆందోళన చెందారు. ఈ ప్రకటన వెలువడిన వెంటనే మొదట అమెరికా స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. కోవిడ్-19 మహమ్మారి తర్వాత ఇదే అతిపెద్ద ఆర్థిక పతనం అని నిపుణులు చెబుతున్నారు. పన్నుల ప్రభావం వల్ల వ్యాపార వ్యయాలు పెరగడం, ప్రపంచ వాణిజ్యం మందగించడం, సాంకేతిక రంగం పనితీరు దిగజారడం వంటి కారణాల వల్ల ఇన్వెస్టర్లు పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు.

ఇతర సంస్థల వ్యవస్థాపకులు, సీఈఓల నష్టాలు

ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ 7.4 బిలియన్ డాలర్లు (రూ.63 వేల కోట్లు) నష్టపోయారు.

మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ 774 మిలియన్ డాలర్లు (రూ.6,363 కోట్లు) నష్టపోయారు.

ల్ఫాబెట్ సహ వ్యవస్థాపకులు లారీ పేజ్, సెర్గీ బ్రిన్ వరుసగా 4.9 బిలియన్ డాలర్లు (రూ.41 వేల కోట్లు), 4.6 బిలియన్ డాలర్లు (రూ.39 వేల కోట్లు) నష్టపోయారు.

ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ 18 మిలియన్ డాలర్లు (రూ.153 కోట్లు) నష్టపోయారు.

ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ 68 మిలియన్ డాలర్ల (రూ.581 కోట్లు) నష్టాన్ని చవిచూశారు.

**అమెరికా మార్కెట్ల పతనం**

ట్రంప్ ప్రకటనతో అమెరికా మార్కెట్లు 2022 నాటి కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఎస్ అండ్ పి 500 సూచిక 275.05 పాయింట్లు తగ్గి 5,395.92 వద్ద ముగిసింది. నాస్‌డాక్ కాంపోజిట్ 1,053.60 పాయింట్లు తగ్గి 16,547.45 వద్ద ముగిసింది. డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 1,682.61 పాయింట్లు తగ్గి 40,542.71 వద్ద ముగిసింది.

# బీజేపీ నేతలకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్

- మొదటి పేజి తరువాయి

శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వానీ వంటి దూరదృష్టి గల నాయకుల నేతృత్వంలో బీజేపీ ప్రయాణం ప్రారంభమైందని వెల్లడించారు. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో ప్రజాస్వామ్యబద్ధమైన ప్రత్యామ్నాయాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ పార్టీ ఏర్పడిందని తెలిపారు. జాతీయ సేవ ప్రాతిపదికన రూపుదిద్దుకున్న ఒక ఆదర్శం, దేశవ్యాప్తంగా కోట్లాది మంది విశ్వాసాన్ని పొందిన పార్టీగా అభివృద్ధి చెందిందని కొనియాడారు.

"నేడు జేపీ నడ్డా నాయకత్వంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా వ్యూహాత్మక ముందు చూపుతో, బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించింది... కేంద్రంలో వరుసగా మూడు పర్యాయాలు సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ శుభ సందర్భంలో, బీజేపీ జాతీయ నాయకత్వానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరికి, దేశ నిర్మాణానికి అంకితమైన కార్యకర్తలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# తిరుమల శ్రీవారి సేవలో ఏపీ హోంమంత్రి

- మొదటి పేజి తరువాయి

అనంతరం హోంమంత్రి అనిత మీడియాతో మాట్లాడారు.

శ్రీరామనవమి రోజు శ్రీవారిని దర్శించుకోవడం తనకు దక్కిన అదృష్టమని ఆమె అన్నారు. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ముందుండాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖ:సంతోషాలతో ఉండాలని తిరుమలేశుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. విజన్- 2047, పీ-4 విధానంతో రాష్ట్ర ప్రజలను సంపన్నులుగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు.

# ఈ నెల 7వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### మీకోసం నిర్వహిస్తాం-జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ..!

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, ఏప్రిల్,6:**
ఈ నెల 7వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## కృష్ణాజిల్లాలో వాడ వాడల


# శ్రీరామనవమి వేడుకలు..!

### దేవాలయాలు భక్తులతో పోటెత్తాయి.

### రామాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 06:**
శ్రీరామనవమి వేడుకలను కృష్ణాజిల్లా అవనిగడ్డ, మచిలీపట్నం, పెడన, గుడివాడ, గన్నవరం, పామర్రు, పెనమలూరు, నియోజకవర్గ లో ఆదివారం శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాలు భక్తులతో పోటెత్తాయి భక్తులు పెద్ద ఎత్తున తెల్లవారుజాము నుండి ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రామాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు భజన కార్యక్రమాలను చేపట్టి పానకము ప్రసాదాలను భక్తులకు అందించారు. బంటుమిల్లి మండలం







నాగేశ్వరరావు పేటలో అత్యంత వైభవంగా జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో తన కుటుంబ సభ్యులు సహా పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు.

వేద పండితుల ఆశీస్సులు తీసుకుని అనంతరం భక్తబృందంతో అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్ష్మీపురం పంచాయతీ శివార్ రామానగరం దళిత వాడ వద్ద గల జామంత శ్రీ ఆంజనేయ దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి వేడుకలను లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించడంతోపాటు భక్తులకు పానకం ప్రసాదాలను అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు రామానగరం గంగానమ్మ అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో గల శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించగా పేరు బోయిన వెంకటేశ్వర దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా పానకము ప్రసాదాలను అందించడంతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు పేరు బోయిన వెంకటేశ్వరరావు రమణ దంపతులతో పాటు మిలటరీ శ్రీను దంపతులు తదితరులు పాల్గొన్నారు అలాగే స్థానిక బందర్ రోడ్డు లోని భక్తుల వారి వీధిలో గల రామాలయంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించగా ఈ వేడుకలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరామచంద్రుని ఆదర్శాలు ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలి

### దశరథ తనయునిగా, సీతాపతిగా, ప్రజాపాలకుడిగా రాముని జీవితం ఆద్యంతం ఆదర్శనీయమే : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 6 :**
శ్రీరామచంద్రమూర్తి మానవునిగా భూమిపైకి రావడం వెనకున్న అర్థం, పరమార్థం గురించి నేటి యువత తెలుసుకోవాలని, కష్టనష్టాలు, సుఖదుఖాలు, ఆశనిరాశలకు అతీతంగా మానవ జన్మను ఎలా సార్థకం చేసుకోవాలో ఆ పురుషోత్తముడు ఆచరరించి మరీ మనకు తెలియచేశాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మద్దిమల్లయ్య వీధిలోని రామాలయంలో జరిగిన స్వామివారి కల్యాణోత్సవంలో, పండరీపురం 4వ లైన్లో పిల్లలమర్రి శ్రీనివాసరావు మిత్రబృందం నిర్వహించిన నవమి వేడుకల్లో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఎమ్మెల్యేకి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. కల్యాణోత్సవం అనంతరం ప్రత్తిపాటి శ్రీరాముని జీవిత విశేషాల గురించి తెలియచేశారు. ఇచ్చినమాటకు కట్టుబడిన దశరథతనయునిగా, తనవెంట వనవాసానికి వచ్చిన భార్యను రక్షించే సీతాపతిగా, ప్రజల అభీష్టమెరిగి, వారిని రక్షించే గొప్ప పాలకునిగా శ్రీరాముని జీవితంలోని ప్రతి ఘట్టం నేటితరానికి ఆదర్శనీయమని పుల్లారావు తెలిపారు. రాముని గుణగణాలు, ఆదర్శాలు, ఆచరణలో కొంతైనా ప్రతి ఒక్కరూ ముఖ్యంగా నేటియువత అలవర్చుకోవాలని ఆయన సూచించారు. సాంకేతికత మోజులో పడి సమయాన్ని వృథా చేసుకుంటున్న నేటియువత, రోజులో కొంత సమయమైనా ఆధ్యాత్మిక చింతనతో గడపాలని ఎమ్మెల్యే సూచించారు. దైవప్రార్థన, దైవానుగ్రహంతో ప్రతి ఒక్కరి నడత, నడవడిక, జీవితం కొంతైనా మారుతుందన్నారు. స్వామివివేకానంద తన గురువు రామకృష్ణపరమహంస చూపిన సన్మార్గంలో నడిచి, ప్రపంచానికే ఆదర్శవంతమైన వ్యక్తిగా నిలిచాడని ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జయరామిరెడ్డి, టిడిపి నాయకులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దిబోయిన శివ, కక్కెర నాగేశ్వరరావు, శివమ్మ, తియ్యగూర యశ్వంత్ రెడ్డి, కనమర్లపూడి రమేష్, లక్ష్మి తిరుమల, కొత్త కోటేశ్వరరావు, మురకొండ మల్లిబాబు, తుబాటి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## పెడన ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణం..!





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 06:**
పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి ప్రార్థన మందిరం లో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగినది. పెడన పట్టణ ఆర్యవైశ్య పెద్దలు కొల్లిపర కృష్ణాంజనేయ గుప్తా కనక జయలక్ష్మి దంపతుల కుమారుడు పరిపూర్ణ గుప్త కోడలు వాణిశ్రీ దంపతులచే సీతారాముల కళ్యాణమును శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా కొల్లిపర కృష్ణాంజనేయ గుప్త వారి నివాసం నుండి వాసవి ప్రార్థన మందిరం వరకు నిర్వహించిన సన్నాయి మేళం ఊరేగింపులో ఏర్పాటుచేసిన భక్తి పాటల కోలాట ప్రదర్శన పలువురు భక్తులను ఎంతగానో ఆకర్షించింది. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ సీతారాముల కల్యాణాన్ని తిలకించిన భక్తులకు పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు పానకం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెడన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాస్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ గుప్తా కోశాధికారి తాడేపల్లి కృష్ణ ప్రసాద్ కార్యవర్గ సభ్యులు జల్లూరి రవి సభ్యులు ఉదయగిరి గోపాల్ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తాయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కార్యదర్శి కొమ్మూరి సుమన కోశాధికారి పొన్నూరు అపర్ణ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ కోశాధికారి తమ్మన అన్నపూర్ణ ఉపాధ్యక్షురాలు కొల్లూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నడకతో సంకల్ప సిద్ధి


### - గురు స్వామి పి యల్ నారాయణ

**- 52 రోజులు నరసరావుపేట నుండి శబరిమలై పాదయాత్ర చేసిన గురుస్వామి**









**సంతమాగులూరు పెన్ పవర్ , ఏప్రిల్ 6:**
నడకతో సంకల్ప సిద్ధి పొందవచ్చునని 52 రోజుల పాటు పాదయాత్ర చేసిన అయ్యప్ప గురు స్వామి పి యల్ నారాయణ అన్నారు.నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలంలోని ఏల్చూరు గ్రామనివాసి అయిన పి ఎల్ నారాయణ గత 40 సంవత్సరముల నుండి అయ్యప్ప భక్తునిగా ప్రతి సంవత్సరం మాలలు ధరించి గురుస్వామిగా మారాడు. దీనితో 70 సంవత్సరాలు పైబడిన గురుస్వామి నారాయణ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా పలనాడు జిల్లా నరసరావుపేట పట్టణం నుండి సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామం మీదుగా కేరళ రాష్ట్రంలోని శబరిమలై అయ్యప్ప స్వామి గుడి వద్ద కు 52 రోజులు పాదయాత్ర చేసి దిగ్విజయంగా ముగించుకొని అయ్యప్ప స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. తిరుగు ప్రయాణమై స్వగ్రామమైన ఏల్చూరు గ్రామంలో గురుస్వామి పియల్ నారాయణకు ఏల్చూరు గ్రామంలో హారతి పట్టారు. గురుస్వామిగా పిలవబడే నారాయణను ప్రజలు స్వామి గా స్వీకరించి పాదాలకు పాలాభిషేకం చేశారు.

## విద్యార్థుల చిరునవ్వుల్లోనే

# అసలైన పండుగ

### అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్



బాగుంటే దేశం బాగుంటుందని సంకల్పంతో రైతుల సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని .. దీపం పథకం ద్వారా ప్రజలకు ఉచిత గ్యాస్ సిలిండర్ ను అందిస్తూ ప్రజా నాయకుడిగా ఉత్తమ మంత్రిగా ఇటీవల అవార్డ్ తీసుకోవడం గర్వకారణంగా ఉందని జనసేన నాయకులు గా చెప్పుకోడానికి చాలా సంతోషంగా ఉందని అన్నారు.

**ప్రజా నాయకుడు జన్మదినం**

అనంతరం జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి మాట్లాడుతూ: రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ పుట్టినరోజు సందర్భంగా విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో బాపట్ల బదిరుల పాఠశాల, ముత్తాయిపాలెం అలాగే గుంటూరు మానవతా సేవాసమితి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఆయన చేయటం చాలా సంతోషంగా ఉందని అన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి తోడుగా ఉంటూ, జనసేన పార్టీ చేపట్టిన ప్రతి పోరాటంలో విజయాలలో ఆయన పాత్ర చాలా కీలకమైందని. శ్రీరాముడికి హనుమంతుడు తోడులా పవన్ కళ్యాణ్ కి హనుమంతుడిలా ఉంటున్న నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషదాయకమని జనసేన పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి నాదెండ్ల మనోహర్ అని ఆయన సేవలను కొనియాడుతూ ఆయనకి మరో మారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల నియోజకవర్గ జనసైనికులు కారుమూరి అంజనేష్, పసుపులేటి మహేష్, కామిశెట్టి సాయిబాబు, కోకి రాజశేఖర్ రెడ్డి, పడమటి ధర్మారావు, చిలకల సురేంద్ర, గరిగంటి శ్రీనివాసరావు, మడసాని బాలాజీ, సాయిన రాంబాబు, విష్ణుమొలకల చంద్రమోహన్, దాసరి వినోద్, పడమటి ధర్మారావు, సంగీత యేసోబు, దండుప్రోలు కిషోర్ జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 6:**
బధిరుల పాఠశాలలో నాదెండ్ల మనోహర్ పుట్టిన రోజు వేడుకలు అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు జనసేన నాయకులు ఆధ్వర్యంలో అన్నదానం... పరమపావనమైన శ్రీరామనవమి పర్వదినాన చిన్నారుల చిరునవ్వుల్లో భాగమై, వారితో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడం మహదానందంగా ఉందని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ అన్నారు. ఆదివారం మంత్రి నాదెండ్ల మనోహర్ పుట్టిన రోజు సందర్భంగా బాపట్ల వెదుళ్ళపల్లి బధిరుల పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు అన్నదానం చేశారు. తొలుత గుంటూరు మానవతా సేవాసమితి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం అనంతరం ముత్తాయిపాలెం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు... ముందుగా భారీ కేక్ ను బదిరుల పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల చేత కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.. విద్యార్థులతో కలిసి శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. అనంతరం అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ: జనసేన నాయకులు మంత్రి నాదెండ్ల మనోహర్ వంటి నాయకులను ఆదర్శంగా తీసుకుని నేటి యువత రాజకీయాలు చేయాలన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విలువలకు ప్రాధాన్యమిచ్చే నాయకులను, మానవత్వాన్ని నిండు కలిగిన నేత అని కొనియాడారు. ఆయన మార్గంలో తాము పేదలకు ఆపన్నహస్తం అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా పిడిఎఫ్ బియ్యం ద్వారా రాష్ట్ర ప్రజలను దోచుకున్నారు.. కానీ నాదెండ్ల మనోహర్ హయాంలో రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్నారని అన్నారు. భారీ స్థాయిలో పిడిఎఫ్ బియ్యాన్ని పట్టుకొని పేదలకు చెందవలసిన సంక్షేమ పథకాలు పేదలకే చెందాలని రాష్ట్రంలో రైతు సమస్యలపై దృష్టి సారించి రైతు



## కన్నుల డ్రోన్ కెమెరాలతో నిఘాను పటిష్టం

### అసాంఘిక కార్యకలాపాలకు చెక్.!

### కృష్ణాజిల్లా పోలీసులు





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, ఏప్రిల్, 06:**

జిల్లావ్యాప్తంగా ఏ ప్రదేశంలో అయితే నేరాలు జరిగేందుకు అవకాశం ఉంటుందో ఆ ప్రదేశాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపడుతూ ఎప్పటికప్పుడు వినూత్న ఆలోచనలతో ఆకతాయిలా ఆట కట్టిస్తున్నారు కృష్ణా జిల్లా పోలీస్ యంత్రాంగం అందులో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ ఆర్ గంగాధరరావు ఐపిఎస్, ఆధ్వర్యంలో కనపడని డేగ కన్నుల డ్రోన్ కెమెరాలతో నిఘాను పటిష్టం చేసి అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెడుతున్నారు. అందులో భాగంగా ఈరోజు గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంజనీరింగ్ కాలేజ్ బ్యాక్ సైడ్ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్నారని గుర్తించి, మద్యం సేవిస్తున్న ఇద్దరిని అదుపులోనికి తీసుకొని, వారిపై కేసు నమోదు చేయడం జరిగింది.

## ఆటోను ఢీకొట్టిన కారు

### - ప్రమాదంలో నలుగురు మహిళలకు గాయాలు





**పెన్ పవర్ , ఏప్రిల్ 6, అద్దంకి**

జీవనోపాధికై పొలం పనులకు వెళ్లిన మహిళలు ఆటోలో తిరుగు ప్రయాణించగా కొమ్మలపాడు వద్ద ఆటో ను కారు ఢీకొనడంతో పలువురికి గాయాలైన సంఘటన మండలంలోని కొమ్మాల పాడు గ్రామం వద్ద రాష్ట్రీయ రహదారిలో ఆదివారం సాయంత్రం ఈ సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు వద్ద జరిగిన ఈ సంఘటనలో బల్లికురవ మండలం కూకట్లపల్లి గ్రామానికి చెందిన పలువురుమహిళా కూలీలు మండలంలోని కొమ్మాలపాడు గ్రామ సమీపంలోని మిరప తోటలో ఉన్న మిరపకాయలు కోయటానికి ప్రతిరోజు ఆటోలో వచ్చి వెళుతుంటారు. ఆ క్రమంలోనే ఆదివారం కూడా మిరప కోతలకు వచ్చిన మహిళలు తిరుగు ప్రయాణంలో కొమ్మాలపాడు వద్ద ఆటోను కారు ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో గాయపడిన వారు కూకట్లపల్లి గ్రామానికి చెందిన బి సుశీల, బుల్లెమ్మ, వెంకటలక్ష్మి, సుబ్బాయమ్మ లకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను వైద్యం నిమిత్తం పల్నాడు జిల్లా నరసరావుపేట లోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు స్థానిక ఎస్సై పట్టాభి రామయ్య తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# కన్నుల పండుగగా పోలీస్ రామాలయం

### కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవం.

### జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు..!










**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 06:**

శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పోలీస్ రామాలయం వారు నిర్వహించిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ ఆర్. గంగాధరరావు, ఐపీఎస్, దంపతులు పాల్గొని వేదమంత్రోచ్చారణ నడుమ, సాంప్రదాయబద్ధంగా సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని జరిపించారు. మొదటగా పోలీసు రామాలయంలో వేంచేసి ఉన్న సీతారాములను దర్శించుకుని పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం పోలీస్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో సతి సమేతంగా పాల్గొన్నారు.పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమానికి హాజరై ఆనందోత్సాహాల నడుమ కన్నుల పండుగగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..

పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పవిత్రమైన సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, ఇది కేవలం వివాహ వేడుక మాత్రమే కాదని, ధర్మం, న్యాయం, కర్తవ్య నిర్వహణ లాంటి అనేక గొప్ప ఆదర్శలకు ప్రతిరూపమన్నారు. ఈ పండుగను ప్రతి ఇంటిలో సుఖ సంతోషాలతో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే









**చీరాల,పెను పవర్ ,ఏప్రిల్ 06**

చీరాల మండలం బోయినవారిపాలెంలోని శ్రీ కోదండ రామాలయంలో స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, బాలకొండమ్మ దంపతులు కళ్యాణ వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, స్వయంగా భక్తులకు వడ్డించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పెన్ పవర్, ఏప్రిల్ 5, అద్దంకి**

నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామం లో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు దేవరపల్లి నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి సిరిపురపు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ మండల నాయకులు దుద్దేల గాలెయ్య హాజరైనారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో అయన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న బీజేపీ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు అంచలంచెలుగా ఎదుగుతూ నాడు భారత దేశాన్ని శాసించే స్థాయిలో బిజెపి నిలిచిందని పేర్కొన్నారు. ఆ ఘనత నాటి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి, రాజకీయ కురువృద్ధుడు ఎల్.కె.అద్వాణీ, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందని కొనియాడారు. వీరితోపాటు ఎందరో మహానుభావులు పార్టీ అభ్యున్నతికి కృషి చేశారని గుర్తు చేశారు. మనదేశ సాంప్రదాయం, సంస్కృతిక, ఆచార వ్యవహారాలను కాపాడేందుకు మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కృషి అనిర్వచనీయమన్నారు . వారి ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా సంతమాగులూరు మండలంలో పార్టీ బలోపేతానికి తమవంతు సంకల్పించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్రం సహకారంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. అలాగే అద్దంకి నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నాయకత్వంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల సీనియర్ నేత మక్కెన శ్రీనివాసరావు, యువమోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కె.శ్రీరాం, కూటమి నేతలు సుభాష్ నాయుడు, అనిల్, సాయి, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## రామరాజ్య పాలన స్ఫూర్తితో కూటమి ప్రభుత్వ పాలన

### బుక్కాపురం రాముల వారి దేవాలయలో కళ్యాణమహోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు మండలనేని చరణ్‌తేజ






**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 6 :**

చిలకలూరిపేట : శ్రీ రాముచంద్రుడి దయలో కూటమి మరన్ని సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజలకు చేరువకావాలని జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ ఆకాంక్షించారు. నాదెండ్ల మండలం బుక్కా పురం గ్రామంలో శ్రీకోదండరామాలయంలో శ్రీ రామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణమహోత్సంలో చరణ్‌తేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలోనూ, ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన చరణ్‌తేజను గ్రామస్తులు సాదరంగా ఆహ్వానించి, దేవాలయం వద్దకు తోడ్కొని వెళ్లారు. ఆలయ మర్యాదలతో వేదపండితులు ఘన స్వాగతం పలికి, సత్కరించారు. ఈ సందర్భంగా చరణ్‌తేజ మాట్లాడుతూ నాటి రామ రాజ్యపాలన ప్రజా సంక్షేమ పాలనకు మార్గదర్శకం, అదే స్ఫూర్తితో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. ప్రజల సంక్షేమాభివృద్ది కోసం సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు అహర్నిశలు కష్టపడుతున్నారని వివరించారు. శ్రీరాముని అనుగ్రహంతో అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ముందుండాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖ:సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో చిలకలూరిపేట ఇంచార్జి తోట రాజా రమేష్,మునీర్, భాష, సుభాని, సాంబ, సూర్య,జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో సమాజ క్షేమమే పరమావధిగా మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్థానం

### ఘనంగా మంత్రి నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలు -జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి.



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 6 :**

చిలకలూరిపేట : అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం, భావి తరాల భవిష్యత్తు బంగారు మయం చేయటానికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌తో కలిసి అడుగులు వేస్తున్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పోరాట పటిమ జనసైనికులందరికీ ఆదర్శమని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. జనసేన పార్టీ పీఏసీ చైర్మన్, పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలను ఆదివారం బాలాజి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బుక్కపురం గ్రామం లో రామాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ జన్మదిన కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

**నిబద్ధతతో సమాజ క్షేమమే పరమావధిగా నాదెండ్ల మనోహర్ ప్రస్థానం** ఈ సందర్భంగా బాలాజి మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి అధినేత పవన్‌కళ్యాణ్‌పాటు నాదెండ్ల మనోహర్ ప్రతిపక్షంలో ఎన్నో కష్టాలు పడ్డారని గుర్తు చేశారు. పార్టీని బలోపేతం చేయడంలో... రాజకీయ కార్యక్రమాల నిర్వహణలో మనోహర్ చూపించిన అకుంఠిత దీక్ష, నిబద్ధత జనసైనికులకు స్ఫూర్తి అని తెలిపారు. క్షేత్ర స్థాయి శ్రేణుల నుంచి, పార్టీ నాయకుల వరకూ అందరినీ అనుసంధానించడంలోను... పార్టీ ఆలోచనలను, విధానాలను ముందుకు తీసుకువెళ్లడంలోను ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారని వెల్లడించారు. గతంలో కౌలు రైతు భరోసా యాత్ర, క్రియాశీలక కార్యకర్తలకు బీమా కల్పించడం లాంటి పార్టీ కార్యక్రమాలలో ఆయన కీలక భూమిక పోషించారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాష్ట్ర శ్రేయస్సు, అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్నారని పేర్కొన్నారు. పేదవాడి బియ్యం పక్కదారి పట్టకుండా నేరుగా మంత్రిగా ఉండి నిరంతర దాడులు నిర్వహించారని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోగా రైతులకు సొమ్ము చెల్లించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని వివరించారు. కూటమి ప్రభుత్వ హామీల్లో ఒకటైన దీపం పథకం సామాన్యులకు చేరవయ్యేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. నిబద్ధతతో సమాజ క్షేమమే పరమావధిగా పనిచేస్తున్న నాదెండ్ల మనోహర్ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని బాలాజి ఆకాంక్షించారు.

## నూతన సీఐను కలిసిన టీడీపీ నేత



**చీరాల, పెన్ పవర్, ఏప్రిల్ 06**

చీరాల 1వ పట్టణ సీఐగా సూరేపల్లి సుబ్బారావు పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సీఐను టీడీపీ పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.పట్టణంలోని ట్రాఫిక్ సమస్యపై పటిష్టమైన చర్యలు చేపట్టాలని సీఐను కోరారు.కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సువర్చల సమేత ప్రసన్నాంజనేయ స్వామివారి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు.



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 6 :**

నాదెండ్ల మండలం ఎండుగుంపాలెం గ్రామం నందు వేంచేసి ఉన్న శ్రీ సువర్చల సమేత ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయం వార్షికోత్సవ మరియు శ్రీరామ నవమి సందర్భంగా మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవస్థాన కమిటీ వారు ప్రత్తిపాటి నీ సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గట్టినేని రమేష్, కందుల రమణ, తుపాకుల అప్పారావు, నాగ బాబు, రామాంజనేయులు, నాగేశ్వరరావు, గట్టినేని సాయి, సుమంత్ గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని కళ్యాణ పందిరిలో ఎమ్మెల్యే



**చీరాల,పెన్ పవర్,ఏప్రిల్ 06**

చీరాల పట్టణంలోని పుత్తురాజు వీధిలో శ్రీరామనవమి కల్యాణ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాల కొండయ్య దంపతులు స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సీతారాముని కృపతో ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు అద్భుతంగా పాలిస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గజవెల్లి శ్రీను, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరించనున్న ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్: టీడీపీ కార్యాలయం

### సోమవారం స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 6 :**

చిలకలూరిపేట : నియోజకవర్గంలోని సమస్యలకు సంబంధించి ప్రజలనుంచి మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ కృష్ణదేవరాయలు, పల్నాడు కలెక్టర్ సోమవారం అర్జీలు స్వీకరించనున్నట్లు స్థానిక టీడీపీ కార్యాలయవర్గాలు ఒకప్రకటనలో తెలిపాయి. పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్ లో సోమవారం ఉదయం 10గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పాయి. కూటమిప్రభుత్వం ఆదినుంచీ ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఆ క్రమంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నియోజకవర్గ కేంద్రాల్లో ప్రజలనుంచి పిర్యాదులు స్వీకరించి, పరిష్కారయోగ్యమైన ఫిర్యాదులకు వెంటనే పరిష్కారం చూపడం జరుగుతుంది. ఫిర్యాదుల స్వీకరణకు అన్నివిభాగాలకు చెందిన జిల్లాఅధికార యంత్రాంగం, మున్సిపల్ కమిషనర్, మూడుమండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ప్రజాప్రతినిధుల సమక్షంలోనే ఫిర్యాదులకు అధికారులు పరిష్కారం చూపుతారు అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని చెప్పాయి.



# సీతారాముల జీవితం ఆదర్శప్రాయం

## - జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్













**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 06**

శ్రీరాముడు ఆచరించిన జీవన విధానం పరిపూర్ణ మానవ జీవితానికి నిలువెత్తు నిదర్శనమని, సీతారాముల యొక్క జీవిత చరిత్ర ప్రజలందరికీ ఆదర్శప్రాయమని, కరుణ, దయ, నీతి, చిత్తశుద్ధి, ప్రేమ, ధర్మం, సత్యం ఆచరించి మార్గదర్శకంగా నిలవాలని, చైత్ర శుద్ధ నవమి రోజున జరుపుకునే శ్రీరామ నవమి పండుగను ప్రతి ఇంటా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆకాంక్షించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో వేంచేసియున్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం నందు నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలో ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ దంపతులు పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించి, వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిధ్యాల మధ్య సాంప్రదాయ బద్ధంగా మాంగల్యాధారణ, తలంబ్రాల ఘట్టాలను నిర్వహించి కమనీయంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది, ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ పవిత్రమైన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. సీతారాముల కళ్యాణం కేవలం ఒక వివాహ వేడుక మాత్రమే కాదని, ధర్మం, న్యాయం, ప్రేమ, కర్తవ్య నిర్వహణ వంటి గొప్ప ఆదర్శాలకు ప్రతీకన్నారు. అనంతరం ఎస్పీ దంపతుల చేతుల మీదుగా భక్తులకు, ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకను ఇంత ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి భక్త జన సేవా సమితి సభ్యులను జిల్లా ఎస్పీ అభినందించారు. శ్రీరామ నవమి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రముఖ దేవాలయాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున దేవాలయాల వద్ద బందోబస్తును ఏర్పాటు చేసినట్లు, దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, భక్తులు భక్తి శ్రద్ధలతో క్యూ లైన్ లు పాటిస్తూ ప్రతి ఒక్కరు దైవ దర్శనం చేసుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలీస్ సిబ్బందిని నియమించామని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు,ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు డీఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, ఒంగోలు తాలూకా సీఐ అజయ్ కుమార్, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు యం.రమణ దీక్షితులు, యం.దక్షిణా మూర్తి, శ్రీ సీతారామచంద్ర స్వామి భక్త జన సేవా సమితి సభ్యులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు







**దొనకొండ ఏప్రిల్ 6 పెన్ పవర్**

మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో శ్రీ ఆనందాశ్రమంలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు శ్రీరామనవమి పురస్కరించుకొని శ్రీ ఆనందాశ్రమంలో శ్రీ భైరవానంద స్వామి పరివేక్షణలో ఆశ్రమంలో వేంచేసియున్న శ్రీ సీతా సమేత శ్రీరామచంద్రమూర్తి లక్ష్మణ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు ఉదయం 6 గంటల నుండి శ్రీ రామ అష్టోత్తరము శ్రీరామ రక్షా స్తోత్రము శ్రీరామ సహస్రనామ పూజలు చేసి వడపప్పు పానకము వివిధ రకాల పనులతో నైవేద్యంగా సమర్పించి సామూహిక హారతులు ఇచ్చారు ఆశ్రమంలో విచ్చేసి యున్న సకల దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు అలంకరణలు చేశారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు నిర్వాహకులు వడపప్పు పానకం అన్న ప్రసాద వితరణ చేశారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మందిరంలో ఘనంగా శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం వేడుకలు






**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 06**

ఒంగోలు మంగమూరు రోడ్డు జడ్పీ కాలనీ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మందిరంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మందిర కన్వీనర్ కోడెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక భక్తులు కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు పానకం వడపప్పు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

# శ్రీరాముడు అందరికీ ఆదర్శప్రాయుడు





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 06**

శాంతి, సత్యం, ధర్మానికి ప్రతిరూపమైన శ్రీరాముడు అందరికీ ఆదర్శ ప్రాయుడని ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు అన్నారు. స్థానిక కొణిజేడు బస్టాండ్ లోని సీతారాముల వారి దేవస్థానం లో ఉదయ స్వామి అర్చకత్వంలో భక్తిశ్రద్ధలతో వేలాది భక్తుల నడుమ అంగరంగ వైభవంగా జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతమైన భావాలు కలిగిన ఒక కుమారుడిగా.. సోదరుడిగా, భర్తగా, రాజుగా యావత్ జాతికి మార్గదర్శకుడన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు పోతంశెట్టి దుర్గాప్రసాద్, కార్యదర్శి పోకల సీతమ్మ, సభ్యులు లక్ష్మి, చెన్ను రమేష్, చెన్ను రాఘవ, పోతంశెట్టి ఈశ్వర్, కుర్రా ప్రసాద్ బాబు, పెద్దిశెట్టి వరలక్ష్మి, కొప్పురావూరి సురేష్, అడుసుమల్లి వెంకట్రావు, దండే అనిల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భారీ స్థాయిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గంగమ్మ గుడికి లక్ష రూపాయల విరాళం


**పామూరు, పెన్ పవర్,ఏప్రిల్6.**

తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలో జంగాలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ దేవలాయానికి గ్రామానికి చెందిన దారపనేని హేయన్నారాయణ చౌదరి లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. విరాళాన్ని హేమన్నారాయణ చౌదరి మేనమామలు తిరువీధి ముకుందరావు, విజయకుమార్ మరియు బాబాయ్ సర్పంచ్ దారపనేని కొండబాబు చేతులమీదుగా దేవస్థాన కమిటీ కి అందజేశారు. కార్యక్రమంలో దారపనేని విష్ణువర్ధన్,కేశవరావు, గడ్డం శేషాద్రి ,మానం వెంగళరావు ,గురవయ్య ,చెనికల వెంకటరత్నం, ఎలికా నవీన్ ధనియాల బాలయ్య ఉన్నారు.



# శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని అద్భుతమైన ఆట వెలది పద్యాలు రచించిన ఉపాధ్యాయుడు మునగనూరి రామకృష్ణయ్య

అల్లినగరం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మునగనూరి రామకృష్ణయ్య.
మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆట వెలది పద్య మాలికను రచించిన రామకృష్ణయ్య.
మహా నవమి పండుగ సందర్భంగా మరో పద్యమాలికను అందించిన మునగనూరి రామకృష్ణయ్య.



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 6**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మునుగనూరి రామకృష్ణయ్య తనలో దాగి ఉన్న కవిత్వాన్ని బహిర్గతం చేస్తూ పండుగలు ఉత్సవాల సందర్భంగా ఆట వెలది పద్యాలు రచిస్తూ పలువురితో అభినందనలు పొందుతున్నారు అల్లినగరం గ్రామానికి చెందిన రామకృష్ణయ్య వైఎస్ఆర్ కడప జిల్లా బద్వేలు మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. చిన్నతనం నుంచి కవిత్వం పై మక్కువ పెంచుకున్న రామకృష్ణయ్య పర్వదినాలు ఉత్సవాలు తదితర వాటిని సందర్భంగా చేసుకొని ఆట వెలది పద్యమాలిక రచిస్తూ తన కలానికి పదును పెడుతున్నారు ఆయన రచించిన పద్య మాలికలను చదివి పలువురు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ రామకృష్ణయ్య పై ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళ యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ ఇటీవల అద్భుతమైన ఆటవెలది పద్యమాలికను రచించి అభినందనలు పొందారు కాగా శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవతమూర్తులైన సీతారాముల గొప్పతనాన్ని వివరిస్తూ మరో అందమైన ఆట వెలదీ పద్యమాలికను రచించారు.

ఆ.వె
అన్న తమ్మికెపుడు నాదర్శ ప్రాయుండు
భార్యభర్తలకును బాధ్యతలకు
తండ్రి తనయులకును గల తలమానికము గాదె
జయము రామచంద్ర జయము జయము...

ఆ.వె
నవమినాడు పుట్టి భువనమంతయు నేలె
రామచంద్ర ప్రభువు రమ్యముగను
తండ్రి మాటకొరకు తానడవుల కేగె
జయము జయముబలుక జగతిజనులు...

ఆ.వె
రామనామమెపుడు కామితములు దీర్చు
పాప పంకిలమును పార ద్రోలు
చింతలన్నిదీర్చు చింతించ నామంబు
జయము రామచంద్ర జయము జయము....

ఆ.వె
పడతి సీతనడిచె పతివెంట నడవికి
రక్షణార్థమెడలె లక్ష్మణుడును
కష్టనష్టములను కలిసి నడిచిరంత
జయము రామచంద్ర జయము జయము...

ఆ.వె
రామ నామమెపుడు రమ్యమై వర్థిల్లు
భక్త జనులకెల్ల బంధుకోటి
తలచినంత జనులు పలికేటి దేవుండు
జయము రామచంద్ర జయము జయము...

రామకృష్ణ మునగనూరి.



# రాజుపాలెంలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 6**

మండలంలోని రాజుపాలెం గ్రామంలో ఆదివారం నాడు బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఆ గ్రామానికి చెందిన జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎస్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు బొంతల కృష్ణ విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన బిజెపి జెండాను ఎగరవేశారు అనంతరం భారతీయ జనతా పార్టీ విధి విధానాలు, ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా కార్యదర్శి వై సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ సత్యనారాయణ, ఎం మల్లికార్జున, మండల బిజెపి అధ్యక్షులు డి రమణారెడ్డి, పొదిలి పట్టణ బిజెపి అధ్యక్షులు యుద్ధం మహేష్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష, బిజెపి సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, మర్రిపూడి మండల బిజెపి అధ్యక్షులు ఎస్ సుబ్బారావు, పందిటి మురళి తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 06**

శ్రీరామనవమి సందర్భముగా కోటీస్ షాపింగ్ మాల్ అధినేత కోటి సూర్య నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టంగా. సాంబశివరావు చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా తైక్వాండో నందు ప్రకాశం జిల్లా తరుపున ప్రతిభ కనపరిచిన విద్యార్థిని, విద్యార్థులకు మెడల్స్, ప్రతిభ సర్టిఫికెట్స్ తో అభినందించినారు. ఈ కార్యక్రమంలో వి.హెచ్.పి పెద్దలు శివశంకర్, సోమా సుబ్బారావు, ఈమని బలరాం, డా.రవికుమార్, మాస్టర్ బాషా, రంగ మన్నార్, ఆంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు. తదనంతరం భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కొనకనమిట్ల పెన్ పవర్ ఏప్రిల్ 6**

మండలంలోని చౌటపల్లి,కొనకనమిట్ల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో విద్యుత్ పనుల కారణంగా నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏ.ఈ బ్రహ్మం తెలియచేశారు.చౌటపల్లి,కొనకనమిట్ల సబ్ స్టేషన్ల పరిధిలోనీ గ్రామాలలో సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుండి 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏ.ఈ బ్రహ్మం తెలిపారు.కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.



# ఘనంగా భాజపా 45వ ఆవిర్భావ దినోత్సవం





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 06**

భారతీయ జనతా పార్టీ 45వ, ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఒంగోలులో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మోటర్ సైకిల్ ర్యాలీ లో పాల్గొని భారతీయ జనతా పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ 1980 ఏప్రిల్ ఆరో తారీఖున భారతి జనతా పార్టీ స్థాపించబడిందని పార్టీ మొట్టమొదటి అధ్యక్షులుగా అటల్ బిహారీ వాజ్ పాయి ని నియమించడం జరిగిందని తెలిపారు.పార్టీ అభివృద్ధి కోసం వాజ్ పాయి తో సహా ఎల్.కె అద్వానీ, మురళీ మనోహర్ జోషి, విజయరాజె సింధియా లు పార్టీని అంచలంచెలుగా అభివృద్ధి చేశారని తెలిపారు. బిజెపి కార్యకర్తల కృషి, పట్టుదల,అంకితభామే కారణంగా 1984లో రెండు సీట్లు గెలిచిన భారతీయ జనతా పార్టీ అంచలంచెలుగా ఎదుగుతూ నేడు దేశానికి మూడుసార్లు ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ని గెలిపించుకోవడం జరిగిందన్నారు. దేశ భద్రత,అభివృద్ధి భారతీయ జనతా పార్టీ.. నరేంద్ర మోడీ లాంటి నాయకులు వల్లే అవుతుందని నేతలు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ బలపడటం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా భాజపా అధ్యక్షులు శెగ్గం శ్రీనివాస రావు,పి.వి. శివారెడ్డి,నిడమానూరి కళ్యాణ్ చక్రవర్తి, నాగేంద్ర యాదవ్, బొద్దులూరి ఆంజనేయులు, యోగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సీతారామ కళ్యాణ మహోత్సవం


గ్రామ గ్రామాన వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు.
కొమరోలు లోని పట్టాభి రామస్వామి ఆలయంలో వైభవంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవం.
అక్షింతలు చల్లి భక్తిని చాటుకున్న వందలాది మంది భక్తులు.
ఆలయానికి తరలివచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ.





**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 6**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం కొమరోలు లోని పట్టాభి రామస్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వారు మొదట ఆలయంలోని గర్భగుడిలో గల సీతారామ లక్ష్మణ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ధ్వజ స్తంభానికి పూజలు చేశారు. మధ్యాహ్నం వేదికపై ఏర్పాటు చేసిన సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుక కార్యక్రమాలలో భక్తులు పాల్గొన్నారు. సీతారాముల విగ్రహాలను పట్టు వస్త్రాల తో అలంకరించి సాంప్రదాయపద్ధంగా కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించారు .ఆ సందర్భంగా హాజరైన భక్తులు అక్షింతలు చల్లి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .సాయంత్రం 6 గంటల నుంచి సీతారామ లక్ష్మణ విగ్రహాల ప్రత్యేక వాహనంపై అలంకరించి గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు .ఆ సందర్భంగా ప్రజలు కాయ కర్పూరం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. భక్తులకు పానకం వడపప్పు పంపిణీ చేశారు.



# ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

ఎమ్మెల్యే అశోక్ రెడ్డి.







**పెన్ పవర్, కంభం ఏప్రిల్ 6**

శ్రీరామ నవమి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పలు ఆలయాలను సందర్శించి సీతారాముల స్వామి వార్లను దర్శించుకున్నారు. కంభం మండలం పెద్ద నల్లకాల్వ గ్రామంలోని రామాలయంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్న కంభం గ్రామంలో నిర్వహించిన నవమి వేడుకల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామ నవమి ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని రైతాంగం సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా అన్నీ రంగాల్లో రాణించాలని ప్రజలందరూ అభివృద్ధి పథంలో ముందుకు నడవాలని భగవంతున్ని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు మండల నాయకులు ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.



# అంత తేడా వచ్చాక తీసేయొచ్చుగా చంద్రబాబు.. ఇంకా నాన్చటమా?



**హైదరాబాద్ పెన్ పవర్:** గతంతో పోలిస్తే చాలా విషయంలో మారారు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు. అయితే.. కీలకమైన కొన్ని విషయాల్లో ఆయనలో పాత వాసనలు అలానే కనిపిస్తున్నాయి. పార్టీ గీతను దాటిన తెలుగు తమ్ముళ్లపై చర్యల కత్తి ఝుళిపించే విషయంలో విపరీతమైన నానుడి ధోరణిని ప్రదర్శిస్తుంటారు. దీన్నో అడ్వాంటేజ్ గా తీసుకుంటారు కొందరు నేతలు. స్థానికంగా ఉండే అధిపత్య పోరును మొక్కలా ఉన్నప్పుడే కట్ చేయాల్సింది పోయి.. చూసిచూడనట్లుగా ఉండటం.. క్రమశిక్షణ లేని కారణంగా పార్టీలో అదో లొల్లిగా మారటం అప్పుడప్పుడు చోటు చేసుకుంటూ ఉంటుంది.

ఈ తటపటాయింపు మరికొందరు నేతలు అవకాశం తీసుకునేలా చేస్తుంది. గీత దాటిన ఎవరైనా సరే.. చర్యలు సీరియస్ గా ఉంటాయన్న సందేశాన్ని పంపే విషయంలో చంద్రబాబు గతంలో మాదిరే వ్యవహరిస్తున్నారు. అందుకు కొలికపూడి వ్యవహారమే ఒక ఉదాహరణగా చెప్పాలి. తిరువూరు ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న తెలుగుదేశం పార్టీ నేత కొలికపూడి శ్రీనివాసరావు. అయితే.. తిరువూరు పార్టీ నేతలకు.. ఎమ్మెల్యేకు మధ్య లడాయి నడుస్తోంది. దీన్ని రాజీ చేయటమో.. లేదంటే చర్యలు తీసుకోవటమో చేయాలి. కానీ.. ఇవేమీ చేయని చంద్రబాబు తీరుతో ఈ ఇష్యూ అంతకంతకూ ముదురుతున్న పరిస్థితి. తాజాగా నందిగామ పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు మంత్రులు.. ఎమ్మెల్యేలు హాజరయ్యారు. తరచూ వార్తల్లోకి వస్తూ.. పార్టీ పంచాయితీల పెద్దగా మారిన కొలికపూడి ఇష్యూపై పార్టీ అధినాయకత్వం సీరియస్ గా ఉంది. చంద్రబాబు పర్యటనకు సందర్భంగా ఈ వాదనకు బలం చేకూరేలా పరిణామాలు చోటు చేసుకున్నాయి. హెలిప్యాడ్ కు చేరుకున్న చంద్రబాబును తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి నమస్కరించారు. అయితే.. చంద్రబాబు ఒక్క క్షణం ఆయన్ను చూసి.. పక్కనున్న నేతను భుజం తట్టారు. కొలికపూడిని మాత్రం పలుకరించలేదు. చంద్రబాబును కలిసేందుకు మహిళా నేతలు.. ఇతర నేతలు ముందుకు రావటం.. వారికి చంద్రబాబు ప్రాధాన్యత ఇవ్వటంతో కొలికిపూడి ఒంటరి అయినట్లుగా సీన్ మారింది. ఇలాంటి పరిస్థితి కంటే కొలికిపూడి ఇష్యూను సెటిల్ చేయటం.. లేదంటే ఆయనపై చర్యలు తీసుకోవాలే తప్పించి.. ఇలా వ్యవహరించటం ద్వారా స్థానిక పంచాయితీ పరిష్కారం కాకుండా ఉంటుందన్న విషయాన్ని చంద్రబాబు ఎందుకు మిస్ అవుతున్నట్లు? అన్నది ప్రశ్న. గతంలోనూ ఇలానే ఇష్యూలను నాన్చేవారు. అవి కాస్తా ముదిరి పాకాన పడేవి. ఇప్పుడు కూడా అదే ధోరణిని ప్రదర్శించటాన్ని పలువురు తప్పు పడుతున్నారు.

# ఇజ్రాయెల్ తెగింపు.. ఇద్దరు యూకే ఎంపీల నిర్బంధం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన ఇద్దరు బ్రిటన్ పార్లమెంటు సభ్యులను (ఎంపీలు) ఇజ్రాయెల్ అధికారులు అడ్డుకుని నిర్బంధించడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ ఘటనను బ్రిటన్ తీవ్రంగా పరిగణిస్తోంది. యూకే విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ ఈ చర్యను ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఖండించారు. ఈ మేరకు పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు కథనాలను ప్రచురించాయి. లేబర్ పార్టీకి చెందిన యువాన్ యాంగ్, అబ్తిసామ్ మొహమ్మద్ అనే ఇద్దరు మహిళా ఎంపీలు శనివారం లండన్‌లోని లుటాన్ విమానాశ్రయం నుంచి ఇజ్రాయెల్‌కు చేరుకున్నారు. యువాన్ యాంగ్ ఎర్లీ, వుడ్లీ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తుండగా, అబ్తిసామ్ మొహమ్మద్ షెఫీల్డ్ సెంట్రల్‌కు ఎంపీగా ఉన్నారు. టెల్‌అవీవ్‌లోని విమానాశ్రయంలో దిగిన వెంటనే ఇజ్రాయెల్ భద్రతా సిబ్బంది వారిని అడ్డుకుని నిర్బంధించినట్లు తెలుస్తోంది. అయితే కొంత సమయం తర్వాత వారిని విడుదల చేశారు. ఈ ఘటనపై ఇజ్రాయెల్ స్పందించింది. తమ భద్రతా దళాల కార్యకలాపాలను డాక్యుమెంట్ చేయడంతో పాటు తమపై వ్యతిరేకతను పెంచేందుకు ఆ ఎంపీలు వచ్చారని ఆరోపించింది. అందుకే వారి రాకను అడ్డుకున్నట్లు ఇజ్రాయెల్ పేర్కొంది.

ఇజ్రాయెల్ చర్యపై యూకే విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ తీవ్రంగా స్పందించారు. “ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన యూకే పార్లమెంటరీ ప్రతినిధి బృందంలోని ఇద్దరు ఎంపీలను అక్కడి అధికారులు నిర్బంధించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారి చర్య తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మా ఎంపీలతో వారు ఈ విధంగా వ్యవహరించడం సరికాదు. ఇదే విషయాన్ని అక్కడి ప్రభుత్వంలోని నా సహచరులకు స్పష్టం చేశాను” అని లామీ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం ఇజ్రాయెల్ - హమాస్‌ల మధ్య కాల్పుల విరమణ, గాజాలో శాంతి నెలకొల్పడం వంటి కీలకమైన అంశాలపై దృష్టి సారించిందని లామీ స్పష్టం చేశారు. ఇలాంటి సమయంలో యూకే ఎంపీలను నిర్బంధించడం ఇరు దేశాల మధ్య సంబంధాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇద్దరు యూకే ఎంపీలను నిర్బంధించిన ఘటనను బ్రిటన్ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై ఇజ్రాయెల్‌తో ఉన్నత స్థాయిలో చర్చలు జరిపే అవకాశం ఉంది. ఒకవైపు గాజాలో శాంతి కోసం ప్రయత్నిస్తున్న సమయంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసే అవకాశం ఉంది. భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో వేచి చూడాల్సి ఉంది.

# ఆర్ఎస్ఎస్ టార్గెట్...రాహుల్ చెప్పినట్లే అవుతుందా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో వక్ఫ్ సవరణ బిల్లు 2025 పార్లమెంట్ ఆమోదం పొందింది. అయితే దాని ప్రకంపనలు మాత్రం దేశమంతా అలాగే ఉన్నాయి. ఈ బిల్లు చట్టం అవుతున్న వేళ అడ్డుకునేందుకు ఇతర మార్గాలను ప్రత్యర్థులు అన్వేషిస్తున్నారు. కొందరు సుప్రీంకోర్టుకు వెళు తున్నారు. మరి కొందరు రాష్ట్రపతి అపాయింట్మెంట్ తీసుకుని బిల్లు మీద సంతకం చేయకుండా విన్నపం చేయాలని చూస్తున్నారు

వక్ఫ్ సవరణ బిల్లు విషయంలో అయితే దేశంలోని విపక్షాలు అన్నీ ఆగ్రహంగానే ఉన్నాయి. ఇక ప్రత్యేకించి ఒక వర్గం నాయకులు అయితే నిరసనలు వ్యక్తం చేస్తూనే ప్రతిపక్షాల నిస్సహాయత మీద కూడా ఫైర్ అవుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్ర నేత లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు అయిన రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లుని కేంద్రం ఆమోదించడం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే అని దుయ్యబెట్టారు. బీజేపీ ఆలోచనలను కూడా ఆయన తప్పుపట్టారు.

అంతటితో ఆగని ఆయన ఆర్ఎస్ఎస్ తర్వాత టార్గెట్ ఏమిటో కూడా చెప్పారు. ఆర్ఎస్ఎస్ కాథలిన్ చర్చిలను క్రైస్తవ సమాజాన్ని టార్గెట్ చేసే అవకాశం ఉందని ఆయన ఎక్స్ వేదికగా సంచలన ఆరోపణలు చేశారు. దానికి ఆయన ఆర్ఎస్ఎస్ తన వెబ్ సైట్ లో రాసిన ఒక వ్యాసాన్ని ఉదహరిస్తున్నారు. భారత దేశంలో కాథలిన్ సంస్థలకు ఏకంగా ఏడు కోట్ల హెక్టార్ల భూమి ఉందని ఆ వ్యాసంలో రాసిన విషయాన్ని ట్వీట్ లో పంచుకున్నారు. ఈ రోజుకు దేశంలో అతి పెద్ద ప్రభుత్వేతర భూ యజమానులుగా కాథెలిన్ సంస్థలు ఉన్నాయని ఆర్ఎస్ఎస్ పేర్కొంది అని రాహుల్ గాంధీ గుర్తు చేస్తున్నారు.

తాను వక్ఫ్ బిల్లు ముస్లింల మీద దాడిగా గతంలోనే చెప్పాను అని ఆయన అంటున్నారు. ఇపుడు చూస్తే ఇతర వర్గాలను కూడా ఆర్ఎస్ఎస్ లక్ష్యంగా చేసుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు. ప్రస్తుతం క్రైస్తవ సమాజం కూడా ఇబ్బందులో పడినట్లే అని తేల్చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఆర్ఎస్ఎస్ వెబ్ సైట్ వ్యాసంలో ఏముంది అన్నది చూస్తే కనుక దేశంలో ఎవరికి ఎంత ఎక్కువ భూమి ఉంది అంటూ కాథలిన్ చర్చి వర్సెస్ వక్ఫ్ బోర్డు చర్చ అని హెడ్డింగ్ తో ఆ వ్యాసం సాగుతుంది. ఇక కాథలిన్ సంస్థలకు దఖలు పడిన భూమిలో అత్యధిక భాగాని బ్రిటిష్ పాలకులు ఈ దేశాన్ని ఏలుతున్న కాలంలో అంటే 1927లో ఇండియన్ చర్చి చట్టం ద్వారా దఖలు పడిందని పేర్కొన్నారు. వలసవాదుల కాలంలో లీజుగా తీసుకున్న ఈ తరహా భూములను ఇక మీదట చర్చి ఆస్తిగా గుర్తించబోమని 1965 నాటి ప్రభుత్వ ఉత్తర్వులను కూడా ఈ వ్యాసంలో గుర్తు చేశారు. ఇలా సాగిన ఈ వ్యాసాన్ని ఇపుడు రాహుల్ తన ట్వీట్ లో ప్రస్తావిస్తే బీజేపీ ఆర్ఎస్ఎస్ టార్గెట్ కాథలిన్ చర్చి భూములే అని కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాలా కూడా ఆరోపిస్తున్నారు. మరి అలా జరుగుతుందా రాహుల్ చెప్పిందే అవుతుందా అన్నది చూడాలి. ఏది ఏమైనా రాహుల్ వ్యాఖ్యలు అయితే ఇపుడు రాజకీయంగా కలకలం రేపుతున్నాయి.

# వైసీపీ సోలో : మిత్రులు లేరా... వద్దా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజకీయం అంటేనే మందితో పని. కలసి సాగడం. నంబర్ పెంచుకోవడం. ప్రజాస్వామ్యంలో నంబర్ కి ఉన్న విలువ దేనికీ లేదు. ఈ విషయం బాగా తెలిసి నంబర్ గేం లో తలపండిన వారు చంద్రబాబు అయితే ఆయనకు పూర్తి ఆపోజిట్ గా జగన్ ఉంటారు. తాను సింగిల్ అంటారు. సోలోగానే సో బెటర్ అంటారు.

వైసీపీ పుట్టాక మూడు సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసింది ఒకటి విజయం సాధించింది. అయితే ఇవన్నీ సోలోగానే. అంతా జగన్ క్రెడిట్ లోనే. ఓటమి కూడా ఆయనే తీసుకోవాలి అన్నది కూడా ఉంది. అయితే రాజకీయాలు ఒకప్పటిలా లేవు కాంగ్రెస్ పార్టీ ఏకంగా నాలుగు దశాబ్దాల పాటు ఈ దేశాన్ని ఒంటి చేత్తో పాలించింది. ఎంతో సాధించింది కానీ ఈ రోజుకు చూస్తే కాంగ్రెస్ ఒంటరి పోరు అంటే ఆలోచిస్తుంది.

తనకు నచ్చినా కాకపోయినా అందరితో కలసి వెళ్తోంది. అన్నీ పంచుకుంటోంది. అనేక రాష్ట్రాల్లో అలా కాంగ్రెస్ ఉనికిని కాపాడుకుంటోంది. దీని ఫలితాలు ఏదో నాటికి అయితే వస్తాయని బలంగా నమ్ముతోంది. ఇక ప్రాంతీయ పార్టీలలో బలంగా ఉన్న తమిళనాడులోని డీఎంకే సైతం పొత్తులు కడుతోంది.

అలాగే తెలంగాణాలో బీఆర్ఎస్ కొంతకాలం లెఫ్ట్ పార్టీలతో దోస్తీ నెరపింది. ఉద్యమ కాలంలో అయితే ఎందరితోనో కలిసి కూడింది 2009 ఎన్నికల్లో టీడీపీతో 2004లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకునే ఎదిగింది. ఇక ఏపీలో చూస్తే జనసేన మొదటి నుంచి పొత్తులతోనే వస్తోంది. తెలుగుదేశం గురించి చెప్పాల్సింది వేరేగా లేదు పొత్తులకే కొత్త భాష్యం చెబుతూ ఎప్పటికప్పుడు ఎదుగుతూ వస్తోంది. పొత్తుల వల్ల అత్యధికంగా లాభపడిన పార్టీగా కూడా టీడీపీకి పేరుంది.

మరి రాజకీయం ఇంతలా విపులంగా గతాన్ని వర్తమానాన్ని విడమరచి చెబుతూంటే వైసీపీ మాత్రం సోలో గీతాలన ఆలపిస్తోంది. ఒంటరి పోరుకే రెడీ అంటోంది ఆ పార్టీ నాయకులు అదే మాట మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీని ఏకంగా టీడీపీ కూటమిలో కలిపేయడం ద్వారా అంబటి రాంబాబు తమకు ఎప్పటికీ ఇండియా కూటమి వైపు వెళ్ళే ఉద్దేశ్యమే లేదని చెప్పేశారు.

అలాగే ఏపీలో వామపక్షాల విషయం కూడా వైసీపీ పట్టించుకోవడం లేదు ఇప్పటిదాకా పార్టీ ఒంటరిగానే ఆందోళనలు చేసింది. ఫ్యూఆర్ లో కూడా అదే రకమైన ఆలోచనలో ఉంది. నిజానికి చూస్తే ఏపీలో వామపక్షాలను కలుపుకుని పోతే వైసీపీకి బెటర్ అన్నది ఉంది. వారికి బలం తక్కువగా ఉన్నా సిద్ధాంత బలం ఎక్కువ.

పైగా వారు ఉద్యమాలు చేస్తే అవి జనమలోకి బాగా వెళ్తాయి. వారి దన్ను ఉంటే వైసీపీ నిరసనలూ హైలెట్ అవుతాయి. కార్మిక వర్గాలలో బలమైన సంఘాలు వారికి ఉన్నాయి. ప్రతీ నియోజకవర్గంలో కనీసంగా రెండు వేల ఓట్ల దాకా వామపక్షాలకు ఉంది అని ఒక లెక్క చెబుతారు. మరి ఢీ అంటే ఢీ కొడుతున్న ఏపీ రాజకీయాల్లో ప్రతీ ఒక్క ఓటీ కీలకమే అని వేరేగా చెప్పాల్సింది లేదు. ఆ విధంగా చూసుకుంటే కనుక కామ్రేడ్స్ లో చెలిమి వైసీపీకి మేలు అని అంటున్నారు. వారు చాలా వేగంగా జనాల ఒపీనియన్ ని చేంజ్ చేయగలరు అని అంటారు. వైసీపీ తానుగా విమర్శించే జనాలలో వచ్చే ఇంపాక్ట్ వేరుగా ఉంటుంది. అదే కామ్రేడ్స్ చేసే విమర్శలకు ఒక విలువ గౌరవం ఉంటాయని అంటున్నారు.

అయితే వైసీపీ ఆలోచనలు మాత్రం ఒంటరి పోరుకే సై అన్నట్లుగా ఉన్నాయని అంటున్నారు. మరో నాలుగేళ్ళలో ఎన్నికలు ఉన్నాయి. ఇంకా చాలా దూరం ఉంది. ఈ మధ్యలో ఏమైనా మార్పులు ఉంటాయా లేదా అన్నది తెలియదు కానీ వైసీపీ అధినాయకత్వం ధోరణి చూస్తే కనుక ఒంటరి పోరుకే రెడీ అన్నట్లుగానే ఉంది అని అంటున్నారు. వామపక్షాలు కూడా వైసీపీ ఫిలాసఫీ తెలుసు కాబట్టి ఆ వైపుగా ఎలాంటి ఆశలు పెట్టుకోవడం లేదు అని కూడా అంటున్నారు. కూటమిలో మూడు పార్టీలతో బలంగా ఉన్న ఏపీ రాజకీయాల్లో వైసీపీ ఒంటరి పోరు ఆ పార్టీకి ఏ మేరకు మేలు చేస్తుంది. ఏ తీరం చేరుస్తుంది అన్నది అయితే వేచి చూడాల్సిందే మరి.

# అయోధ్య రాముడికి ‘సూర్య’తిలకం.. చూసి తీరాల్సిన అద్భుతం



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశమంతా శ్రీరామ నామస్మరణతో పులకించిపోతోంది. భక్తులు రామయ్య ఆలయాలకు పోటెత్తారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండుగలా జరుగుతున్నాయి. గత ఏడాది జనవరిలో శ్రీరాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ట జరిగిన తర్వాత ఇది రెండవ శ్రీరామనవమి. ఈ శుభ సందర్భంగా అయోధ్య ఆలయంలో ఒక అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి విగ్రహం నుదిటిపై సూర్య కిరణాలు తిలకంలా ప్రకాశించాయి. ఈ అపురూప ఘట్టాన్ని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఆలయ నిర్మాణం సమయంలోనే సూర్య కిరణాలు స్వామివారి నుదిట తిలకం దిద్దేలా శాస్త్రవేత్తలు ప్రత్యేకంగా రూపొందించారు. ఈ అద్భుత దృశ్యానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయోధ్య రామాలయం నిర్మాణం అనేక ప్రత్యేకతలను సంతరించుకుంది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ శాస్త్రవేత్తలు, నిపుణులు మరియు కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు సంయుక్తంగా అయోధ్య రామాలయంలో ఈ సూర్య తిలకం వ్యవస్థను ఏర్పాటు చేశారు. గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్య కిరణాలు పడేలా దీనిని రూపొందించారు.

**కటకాలతో ప్రత్యేక ఏర్పాట్లు:**

రామయ్య విగ్రహం నుదుటిపై సూర్య కిరణాలు పడటానికి ఆలయం మూడవ అంతస్తులో ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. కుంభాకార - పుటాకార కటకాలను ఉపయోగించి, వాటిని పైపులతో అనుసంధానించి ఒక ప్రత్యేకమైన విధానాన్ని రూపొందించారు. ఆలయం పైభాగంలో సూర్యకాంతిని గ్రహించడానికి ఒక పరికరం ఏర్పాటు చేశారు. అక్కడ గ్రహించిన కాంతి, పైపుల లోపల అమర్చిన కటకాల ద్వారా ప్రసరించి, బాలరాముడి నుదుటిపై అచ్చంగా తిలకం వలె కనిపిస్తుంది. ఈ అద్భుత దృశ్యాన్ని చూడటానికి భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు.

ప్రతి శ్రీరామ నవమి రోజున ఈ సూర్య తిలకం ఆవిష్కృతం అవుతుంది. దీని కోసం ప్రత్యేకమైన మెకానిజం ఉంది. గేర్ టీత్ మెకానిజం ద్వారా 365 రోజులు సూర్యకాంతిని గ్రహించే అద్దం కదులుతూ ఉంటుంది. సరిగ్గా శ్రీరామనవమి సందర్భంగా, అది నిర్ణీత స్థానానికి చేరుకుంటుంది, తద్వారా సూర్య కిరణాలు బాలరాముడి నుదుటిపై తిలకంలా పడతాయి. ఈ ఆలయ నిర్మాణంలో కేవలం వాస్తు శాస్త్రాన్నే కాకుండా, అనేక శాస్త్రీయ , సాంకేతిక అంశాలను పరిగణనలోకి తీసుకున్నారని స్పష్టమవుతోంది. గత ఏడాది రాముడి ప్రాణప్రతిష్ట జరిగిన తర్వాత అయోధ్య రామాలయానికి భక్తుల తాకిడి భారీగా పెరిగింది. కోట్లాది మంది భక్తులు అయోధ్యకు వచ్చి బాలరాముడిని దర్శించుకుని ఆయన ఆశీర్వాదాలు పొందుతున్నారు. మహాకుంభమేళా సమయంలో త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు కూడా యూపీలోని అయోధ్యకు వెళ్లి రాముడి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# బుమ్రా వచ్చేశాడుగా... ముంబయి ఇండియన్స్ లో కొత్త జోష్

గాయం నుంచి కోలుకున్న బుమ్రా

బుమ్రా పునరాగమనం చేశాడంటూ ముంబయి ఇండియన్స్ ప్రకటన

ఆర్సీబీతో ఎంఐ మ్యాచ్ లో ఆడనున్న బుమ్రా!




**హైదరాబాద్ పెన్ పవర్:** ముంబై ఇండియన్స్ అభిమానుల్లో ఆనందం వెల్లివిరిసేలా, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా రాబోయే ముంబయి ఇండియన్స్ జట్టులోకి పునరాగమనం చేశాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకున్న బుమ్రా జట్టులో చేరాడని ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ వెల్లడించింది. ఎంఐ ఫ్యాన్స్ కు ఇది నిజంగా పూనకాలు తెచ్చే వార్తే. ఎందుకంటే, ఈ ఐపీఎల్ సీజన్ లో సరైన స్ట్రయిక్ బౌలర్ లేక ఆ జట్టు తీవ్రంగా ఇబ్బంది పడుతోంది. ఇప్పటిదాకా 4 మ్యాచ్ లు ఆడితే, అందులో మూడింట్లో ఓడిపోయింది. ఈ నేపథ్యంలో, బుమ్రా తిరిగొచ్చాడన్న వార్త అభిమానులను ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతోంది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబయి ఇండియన్స్ ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ఒక వీడియోను విడుదల చేస్తూ ప్రకటించింది. "గర్జించడానికి సిద్ధం" అనే క్యాప్షన్‌తో వీడియోను పంచుకుంది. బుమ్రా తిరిగి రావడం ముంబయి ఇండియన్స్‌కు ఎంతో ఊరటనిచ్చే అంశం. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (%జశీజు%) గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో బుమ్రా పునరాగమనానికి మార్గం సుగమం అయింది. బుమ్రా రాకతో

ముంబై ఇండియన్స్ బౌలింగ్ దళం మరింత బలోపేతం అవుతుంది. బుమ్రా రాకతో జట్టుకు ఒక కొత్త ఊపు వస్తుందని భావిస్తున్నారు. బుమ్రా తన కచ్చితమైన యార్కర్లతో ప్రత్యర్థులను కట్టడి చేయగలడు. ఒత్తిడిలో కూడా ప్రశాంతంగా ఉంటూ జట్టుకు విజయాలు అందించగల సత్తా ఈ రైటార్మ్ పేసర్ సొంతం. ముంబయి ఇండియన్స్ తన తదుపరి మ్యాచ్‌లో రేపు వాంఖడే స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడుతుంది. ఈ మ్యాచ్ లో బుమ్రా ఎలాంటి ప్రభావం చూపిస్తాడన్నది సర్వత్రా ఆసక్తి కలిగిస్తోంది.

# ప్రేక్షకులపై దాడికి ప్రయత్నించిన పాకిస్థాన్ క్రికెటర్

కివీస్‌తో వన్డే సిరీస్‌లో పాక్ ఓటమి

ఆటగాళ్లను హేళన చేసిన ప్రేక్షకులు

పాక్ క్రికెటర్ ఖుష్‌దిల్ షా ఆగ్రహం...

ఓ అభిమానిపైకి దూసుకెళ్లిన వైనం

ప్రేక్షకుల ప్రవర్తనను ఖండించిన పీసీబీ




**హైదరాబాద్ పెన్ పవర్:** కివీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో పాకిస్థాన్ క్లీన్ స్వీప్ ఓటమి ఎదుర్కోవడంతో అభిమానులు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో, స్టేడియంలో ఆటగాళు ,, అభిమానుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పాక్ క్రికెటర్ ఖుష్‌దిల్ షా ఏకంగా అభిమానులపై దాడికి యత్నించాడు. దీనిపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) స్పందించింది. బే ఓవెల్ మైదానంలో జరిగిన చివరి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో పాకిస్థాన్ ఓడిపోయింది. దీంతో ఆగ్రహించిన కొందరు అభిమానులు ఆటగాళ్లను దూషించారు. డగౌట్‌లో ఉన్న ఖుష్‌దిల్ షాను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరంగా మాట్లాడారు. వారిని వారించే ప్రయత్నం చేసినా వినకపోవడంతో ఖుష్‌దిల్ షా సహనం కోల్పోయి ఒక అభిమానిపైకి వెళ్ళాడు. వెంటనే భద్రతా సిబ్బంది అతన్ని అడ్డుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ సంఘటనపై పీసీబీ ఒక ప్రకటన విడుదల చేసింది. పాక్ ఆటగాళ్లను లక్ష్యంగా చేసుకుని దూషించింది విదేశీ ప్రేక్షకులు అని వెల్లడించింది. వారి ప్రవర్తనను ఖండిస్తున్నామని పేర్కొంది. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసినప్పుడు ఖుష్‌దిల్ షా వారిని వారించడానికి ప్రయత్నించాడని, దీనికి ప్రతిస్పందనగా వారు మరింత అనుచితంగా ప్రవర్తించారని తెలిపింది. స్టేడియం అధికారులు జోక్యం చేసుకుని దురుసుగా ప్రవర్తించిన ఇద్దరు వ్యక్తులను బయటకు పంపించారని పీసీబీ పేర్కొంది. కాగా, ఆ ప్రేక్షకుల్లో కొందరు ఆఫ్ఘనిస్తాన్ కు చెందిన వారు ఉన్నట్లు సమాచారం.

# ఐపీఎల్‌కు రిటైర్మెంట్ అంటూ వార్తలు.. క్లారిటీ ఇచ్చిన ధోనీ




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంటర్నెట్ డెస్క్: చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోనీ ఐపీఎల్ కు రిటైర్మెంట్ ప్రకటిస్తాడని శనివారం వార్తలొచ్చాయి. చెపాక్ వేదికగా దిల్లీ క్యాపిటల్స్, చెన్నై మధ్య జరిగిన మ్యాచ్‌ను వీక్షించేందుకు ధోనీ తల్లిదండ్రులు పాన్ సింగ్, దేవకీదేవీ స్టేడియానికి వచ్చారు. సాధారణంగా వారు మ్యాచ్‌లు చూసేందుకు రారు. కానీ దిల్లీ మ్యాచ్‌కు రావడంతో మాహీ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని కథనాలు పుట్టుకొచ్చాయి. మ్యాచ్ అనంతరం ధోనీ ఆ ప్రకటన చేయకపోవడంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ధోనీ.. తన రిటైర్మెంట్ వార్తలను ఖండించాడు. సీజన్ పూర్తయ్యేవరకు ఐపీఎల్‌కు వీడ్కోలు పలికే ఆలోచన లేదని పేర్కొన్నాడు. "ఇప్పటికిప్పుడు ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించను. నేనింకా ఐపీఎల్‌లో ఆడుతున్నా. ఈ విషయంపై ఏడాదికి ఒకసారి సమీక్షించుకుంటా. ప్రస్తుతం నాకు 43 ఏళ్లు. జులైలో 44వ ఏటలోకి అడుగుపెడతా. ఇంకా ఆడాలా?వద్దా అని నిర్ణయించుకోవడానికి నాకు 10 నెలల సమయం ఉంది. నా రిటైర్మెంట్ ఎప్పుడు అని నిర్ణయించేది నేను కాదు.. నా శరీరం. సీజన్ ప్రారంభానికి ముందు శరీరం సహకరిస్తోందనిపిస్తే ఆడతా. 'ఇక చాలు' అని అనిపించేంతవరకు ఇదే విధానాన్ని కొనసాగిస్తా"

**- మహేంద్ర సింగ్ ధోనీ**

ఇక, ఈ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ పేలవ ప్రదర్శన చేస్తోంది. తొలి మ్యాచ్‌లో ముంబయిపై గెలిచిన సీఎస్కే.. తర్వాత వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. చెన్నై తదుపరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ ఏప్రిల్ 8న చండీగఢ్ వేదికగా జరగనుంది.


సంప్రదాయ దుస్తుల్లో అలయ ఎఫ్ ఎలిగెంట్ లుక్ అభిమానులను ఆకట్టుకుంది

# చరణ్ ఫ్యాన్స్‌కి కిక్కిస్తున్న జాన్వీ

కాలాతీత మైన ఆకర్షణతో దివి వద్యా రైజింగ్ స్టార్

వరుస ఫోటోషూట్లతో అగ్గి రాజేస్తోంది జాన్వీ కపూర్. సాటి కథానాయికలతో పోలిస్తే జాన్వీ టూమచ్ బోలి గా చెలరేగిపోతోంది. అందుకు సంబంధించిన ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్‌ని షేక్ చేస్తున్నాయి. ముఖ్యంగా జాన్వీలోని అల్ట్రా గ్లామరస్ కోణం యువతరానికి స్పెషల్ ట్రీట్‌గా మారుతోంది. ఇటీవల లాక్మేవీక్ లో స్పెషల్ కాన్సెప్ట్ తో రక్తి కట్టించిన జాన్వీ కపూర్.. వేదికపై తనదైన గ్లామర్ ని ఎలివేట్ చేస్తూ మతులు చెడగొట్టింది. ఈ భామ బోల్డ్ షో సోషల్ మీడియాను బ్రేక్ చేసింది. ఇంతలోనే మరో యూనిక్ ఫోటోషూట్ తో రెచ్చిపోయింది. ఈ అల్ట్రా స్టైలిష్ అల్ట్రా గ్లామ్ ఫోటోషూట్ నుంచి వరుస ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్ లో షేర్ అవుతున్నాయి.జాన్వీ టాలీవుడ్ లో అడుగు పెట్టాక మరింతగా రెచ్చిపోతోందని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. అయితే మామ్ శ్రీదేవికి ఉన్న ఇమేజ్ కి భిన్నమైన ఇమేజ్ ని జాన్వీ సొంతం చేసుకుంటోంది. క్లాసిక్ డే నటి శ్రీదేవి గ్లామరస్ పాత్రల్లో నటించినా.. ట్రెడిషన్ పరంగా హద్దులు దాటలేదు. కానీ జాన్వీ అందుకు భిన్నమైన ఇమేజ్ ని తెచ్చుకుంటోంది. ఒక్కోసారి ఈ భామ చెలరేగి గ్లామర్ ని ఎలివేట్ చేస్తుంటే తనను ఉర్ఫీ జావేద్ తో పోలుస్తున్నారు. జాన్వీకి సోషల్ మీడియాలో భారీ ఫాలోయింగ్ ఉంది. ఈ భామ పోస్టింగులు రక్తి కట్టిస్తున్నాయి. జాన్వీ సోషల్ మీడియా పోస్టింగులపై యూత్ రకరకాల కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా చరణ్ అభిమానులు జాన్వీ బోల్డ్ నెస్ పై రకరకాల కామెంట్లతో విరుచుకుపడుతున్నారు. యంగ్ టైగర్ తో దేవర లాంటి బ్లాక్ బస్టర్ లో నటించిన జాన్వీ బుచ్చి బాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ సరసన క్రీడా నేపథ్య చిత్రం పెద్దిలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విడుదలైతే జాన్వీకి మరింత మంచి పేరొస్తుందని భావిస్తున్నారు. ఇందులో జాన్వీకి నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో బుచ్చిబాబు అవకాశం కల్పించాడని చెబుతున్నారు.







On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com